క్లుప్తంగా

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన మల్ల చెన్నయ్య ఇటీవల ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే డబ్బులు సరిపోకపోవడంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ట్రస్టు సభ్యులచే.. చెన్నయ్య ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే స్టీల్, సిమెంట్ తదితర మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, నర్సింహ, వినయ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గట్టుఇప్పలపల్లిలో గ్యాస్ కేవైసీ

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో శనివారం గ్యాస్ ఏజెన్సీవారు గ్యాస్ ఖాతా నంబర్‌కు కేవైసీతో పాటు ఆధార్ లింక్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత రేణురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనతో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామస్తులు తమ గ్యాస్‌బుక్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని కోరారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా ట్రాన్స్‌కో సీజీఎం ఆనంద్

తుర్కయంజాల్: విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ట్రాన్స్‌కో సీజీఎం ఆనంద్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలోని లక్ష్మీనగర్, ఇందిరమ్మ కాలనీలో ఆయన పర్యటించి వినియోగదారుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పలుచోట్ల దెబ్బతిన్న, వంగిపోయిన, తుప్పుపట్టిన కరెంటు పోల్‌లతోపాటు, ట్రాన్స్‌ఫార్మర్లు, పనిచేయని ఏబీ స్విచ్‌లను గుర్తించారు. బిల్లులో పేరు మార్పిడి, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కరుణాకర్, డీఈ యాదగిరి, ఏడీఈ వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన తోట అంజమ్మ (59) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. కాంగ్రెస్ నేత రేణురెడ్డి గట్టుఇప్పలిపల్లికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3000 ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా అంజమ్మ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు.. అంజయ్య, కృష్ణయ్య, పవన్, మచ్చేందర్, శివశంకర్, జీవన్, పవన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు బల్‌దేవ్‌రెడ్డి రాజీనామా



తుర్కయంజాల్: బీఆర్‌ఎస్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కందాల బల్‌దేవ్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మీద ఉన్న అభిమానంతో ఆయనతో కలసి 2003 నుంచి 2012 వరకు, ఆ తర్వాత 2015 నుంచి నేటివరకు కలిసి పనిచేశానని.. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్నిరోజుల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. తన తదుపరి నిర్ణయాన్ని త్వరలో వెల్లడిస్తానని తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీని శుక్రవారం లెక్కించారు. 31 అక్టోబరు నుంచి డిసెంబరు 29వ తేదీ వరకు హుండీ ఆదాయం రూ.3,42,170 వచ్చిందని ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజేందర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, జ్ఞానేశ్వర్‌చారి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, అర్చకులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం



ఆదిత్య (ఫైల్)

పహాడీషరీఫ్: గృహిణి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బి.వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌సీఐ విజ్ఞాన్‌కంచ టౌన్‌షిప్‌లో రాథోడ్ అనిల్ నాయక్ భార్య ఆదిత్య(21)తో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇటీవల దంపతుల నడుమ గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం అనిల్ స్నానానికి వెళ్లిన సమయంలో ఆదిత్య బట్టలు సర్దుకొని.. కుమారుడిని ఇంట్లోనే వదిలేసి వెళ్లిపోయింది. భార్య ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో ఆయన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆమె ఆచూకీ తెలిసిన వారు 87126 62366 నంబర్‌లో సమాచారం అందించాలని ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు కోరారు.

రోడ్డు నిర్మాణం పూర్తయ్యేనా

- అధ్వానంగా ఆగాపల్లి-మంచాల రహదారి
- 2023 జనవరిలో కంకర పోసి వదిలేసిన వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



ఆగాపల్లి-మంచాల రోడ్డు

మంచాల: ఏళ్లుగా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిధులు వచ్చాయి.. పనులు చేపడతామని రెండు దఫాలుగా నాయకులు ప్రకటనలకే పరిమితమయ్యారు తప్పిస్తే ఎలాంటి పనులు చేపట్టలేదు. వివరాల్లోకి వెళ్తే.. నాగార్జున సాగర్ ప్రధాన రహదారి నుంచి మంచాల మండల కేంద్రానికి చేరుకోవాలంటే ఆగాపల్లి నుంచి వయా కాగజ్‌ఘాట్, జాపాల మీదుగా వెళ్లాలి. అలాగే ఆగాపల్లి, కాగజ్ ఘాట్ గ్రామస్తులు కూడా మంచాలకు వెళ్లేందుకు దారి కూడా ఇదే. గత కొన్నేళ్లుగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యింది. కాగజ్‌ఘాట్-జాపాల మధ్య మలుపుల వద్ద, పెద్దమ్మగుట్ట సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డును బాగుచేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

నిధులు మంజూరైనా..

2023 జనవరిలో ఇబ్రహీంపట్నం, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్, మంచాల మండలాలకు సంబంధించిన 9 గ్రామాలకు 39.40 కిలో మీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.9కోట్ల 66లక్షలు మంజూరు చేసింది. అందులో భాగంగా ఆగాపల్లి వయా జాపాల మీదుగా మంచాల రోడ్డు నిర్మాణం కోసం 10 కిలో మీటర్లకు సంబంధించి రూ.2కోట్ల 15 లక్షలను కేటాయించింది. వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు కేవలం కిలో మీటర్ మేరకు రోడ్డుకు ఇరుపక్కల కంకరపోసి వదిలేశారు. తిరిగి పనులు ప్రారంభించలేదు. ఈలోపు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడం, ఎన్నికల అనంతరం నూతన ప్రభుత్వం ఏర్పడటం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొత్త ప్రభుత్వమైనా దృష్టి సారించి ఈ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



ఏళ్లుగా మంచాల రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో అధ్వానంగా మారింది. బైక్‌లపై కూడా పోలేని పరిస్థితి. రాత్రిపూట గుంతలు గమనించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

– బాలరాజ్, మంచాల

త్వరలో పూర్తిచేస్తాం

ఆగాపల్లి-మంచాల రోడ్డు పనులు నిలిచిపోయిన మాట వాస్తవమే. గతంలో రోడ్డుకు ఇరువైపులా కంకర పోసి వదిలేశాం. వాహనదారులు సమస్యను మా దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో పనులు పూర్తిచేస్తాం.

– సాయినాథ్ గౌడ్, పంచాయతీరాజ్ ఏఈఈ

కల్వకుర్తి అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లిలో రూ.11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.7లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యంతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా ప్రజాపాలన పేరుతో దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసుకువస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఎంపీపీ అనిత విజయ్, ఎంపీటీసీ నిట్టె మంగమ్మ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌యాదవ్, మండల అధ్యక్షుడు జగన్, సీఐ వెంకటేశ్వర్లు, ఏఈ కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండల కార్యాలయంలో ఎంపీపీ నర్మద అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం అన్నిరంగాల్లో ముందుకు పోవాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తామన్నారు. సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకట్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే..

వీఆర్‌వన్ ఫౌండేషన్ ద్వారా జాపాలలో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నాహిదా బేగం, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా మంచాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించండి..

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మండల జేఏసీ నాయకులు యాదిరెడ్డి, జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు నిర్మాణ పనులను నిలిపివేయాలి

ఆర్డీఓకు ఎల్మినేడు, కప్పపహాడ్ గ్రామస్తుల వినతి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్మినేడు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 491లో చేపడుతున్న రైస్ మిల్లు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ కప్పపహాడ్, ఎల్మినేడు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎల్మినేడు సర్పంచ్‌కు ఎల్మినేడు గ్రామంలో వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అనంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోదాం అని చెప్పి ఎల్మినేడు పంచాయతీ నుంచి అనుమతులు పొంది తర్వాత రైస్‌మిల్లు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. రైస్‌మిల్లు నిర్మాణం వల్ల స్థానికంగా వాతావరణ కాలుష్య సమస్య ఉత్పన్నం అవుతుందన్నారు. రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఈ నిర్మాణంపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు.. జలంధర్, నర్సింహ, శంకరయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు జగదీశ్వర్, ఉప సర్పంచ్ మునీర్, యాదగిరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అంజయ్య, వెంకటేశ్, సత్తయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బాధ్యతలు అర్చక సంఘానికి అప్పగింత



హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌లోని బాలాత్రిపురసుందరి దేవాలయ నిర్వాహణ బాధ్యతను రాష్ట్ర వీరశైవజంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘానికి అప్పగించారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయ స్థల దాతలు దుగ్గు పార్వతి అర్చక సంఘానికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య మాట్లాడుతూ... ఇక మీదట లోక కల్యాణానికై వీరశైవ జంగమ అర్చక సంఘం చేసే కార్యకలాపాలు ఈ దేవాలయం నుంచే జరిపిస్తామని తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మఠం రాజశేఖరస్వామి, ప్రధాన కార్యదర్శి నందీశ్వరస్వామి, కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్, మహేష్, శైలపతి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి: ఎస్ఎఫ్ఐ

ఆమనగల్లు: స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆమనగల్లు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు అరుణ్ డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ శంకర్, స్టాలిన్, వేణు, శివకుమార్ ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తిచేసి ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆ కంపెనీలకు అనుమతులివ్వొద్దు

ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న ఎంపీటీసీ లక్ష్మమ్మ

యాచారం: మొండిగౌరెల్లిలో స్టోన్ క్రషర్లు, క్వారీలకు అనుమతులు ఇవ్వరాదని ఎంపీటీసీ సభ్యురాలు తాండ్ర లక్ష్మమ్మ అధికారులను కోరారు. మొండిగౌరెల్లిలో శుక్రవారం జరిగిన ప్రజాపాలనలో ఎంపీడీఓ విజయలక్ష్మికి ఈమేరకు ఎంపీటీసీ వినతిపత్రం అందజేశారు. యాచారం-మొండిగౌరెల్లి గ్రామాల మధ్యన మైనింగ్ జోన్ వస్తోందనే వార్తలకు తోడు మైనింగ్ వ్యాపారులు అనుమతుల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతుండటంతో రైతుల్లో భయాందోళన నెలకొందని అన్నారు. అదే విధంగా కొత్తగా బొక్కల కంపెనీ కూడా వస్తోందని పుకార్లు వస్తున్నాయని అన్నారు. మొండిగౌరెల్లిలో స్టోన్ క్రషర్, క్వారీ అడ్డుకున్నందుకు గాను గ్రామంలో ఏడుమందిపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గ్రామంలో వాటి ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వరాదని లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణ, ఉప సర్పంచ్ యాదగిరిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, రైతులు బుచ్చిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మల్లారెడ్డి, సందీప్‌రెడ్డి, సోమశేఖర్, నర్సింహారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రఘుమారెడ్డి, వెంకటేశ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళననే ఇబ్బంది పెట్టారు

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి



సమావేశంలో పాల్గొన్న స్రవంతి, నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: దళిత మహిళను అయినందునే తనను కొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి ఆరోపించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. నన్ను ఇబ్బందులకు గురిచేశారని గత యేడాది ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తే ఈనెల 22న ఏసీపీ పిలిచి కేసులు నమోదు చేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, ఆయన అనుచరుడు ప్రశాంత్‌రెడ్డి, గత కలెక్టర్ అమయ్‌కుమార్, గత మున్సిపల్ కమిషనర్‌పై కేసులు పెట్టానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారనే అక్కసుతో నాపై మరలా ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేను ఈ కేసులో రుద్దితే ఊరుకునేది లేదన్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు రమేష్, సునీత, మమత, మాజీ కౌన్సిర్లు రాములు, కృష్ణ, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైద్యవిద్యను సామాజిక కోణంలో చూడాలి



వేడుకలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: వైద్యవిద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక కోణంలో చూడాలని గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ హోమియోపతి మెడికల్ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థులకు శుక్రవారం వైట్‌కోట్ వేడుకను నిర్వహించారు. విద్యార్థులకు స్టెతస్కోప్, తెల్లటి కోట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేఖ, హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వెంకటరావు, పార్థసారథి, కులకర్ణి, వాసంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏళ్ల కల నెరవేరుతోంది

- శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో ప్రజలు భాగస్వాములు కావాలి
- అందెల శ్రీరాములు యాదవ్



అక్షింతల వితరణలో పాల్గొన్న శ్రీరాములుయాదవ్ తదితరులు

మీర్‌పేట: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో ప్రజలంతా భాగస్వాములు కావాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. శుక్రవారం మీర్‌పేట తిరుమల హిల్స్‌లోని శ్రీ సీతారాముల వారి దేవాలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 22న అయోధ్యలో జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో ప్రత్యక్షంగా పాల్గొనని వారు సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి, పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు నర్సింహ, కార్పొరేటర్లు గోవర్ధన్‌రెడ్డి, భిక్షపతిచారి, హరినాథ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాఘవేందర్, రవీందర్‌రెడ్డి, విక్కీసాగర్, రఘు, రామ్మూర్తి శర్మ పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు

మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి రామాలయం కమిటీ ఆహ్వానం మేరకు అక్షింతల కలశపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రామ మందిరం నిర్మాణం పూర్తికావటం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 31న మీర్‌పేట కార్పొరేషన్‌లో అక్షింతలను ఊరేగించి ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యక్రమం చేపడతామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణం శుభపరిణామం

- మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి



పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

మహేశ్వరం: పురాతన ఆలయాలను పునర్నిర్మించుకోవటం శుభపరిణామమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యశోద-చంద్రయ్య ముదిరాజ్ దంపతులు సొంత డబ్బుతో మావురాల ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, మహా కుంబాభిషేక మహోత్సవ కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. గుడికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, బడికి అంతే ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయాన్ని నిర్మించిన దాతలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునితా నాయక్, సర్పంచ్ ప్రియాంక, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నర్సింహ, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రయ్య, అంజయ్య, సురేందర్ రెడ్డి, ఆనందం, నవీన్, రాజునాయక్, రాజేష్, జయేందర్, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



మాడ్గుల: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడీఓ రాఘువులు



కడ్తాల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



తలకొండపల్లి: మాట్లాడుతున్న చుక్కాపూర్ సర్పంచ్ కిష్టమ్మ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం రెండోరోజు కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో ప్రజాపాలన కౌంటర్ల వద్ద ప్రజలు బారులుదీరారు. దరఖాస్తులను నింపి అధికారులకు అందజేశారు. స్థానిక నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.సందేహాలను నివృత్తి చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ కృపేశ్



ఆమనగల్లు: దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌన్సిలర్ చెన్నకేశవులు



యాచారం: అభయహస్తం దరఖాస్తులను ప్రదర్శిస్తున్న ఎంపీపీ సుకన్య తదితరులు